కామెడీ కథ

# కాసుల దబ్బ

**"ఏమండీ! మీకోసం రాఘవరావుగారు చాలాసార్లు ఫోన్ చేశారు" కౌండిన్యకి అన్నం వడ్డిస్తూ అంది వైశాలి.**

**కౌండిన్య మొహం ఆముదం తాగినట్టయింది ఆ మాటలు వింటూనే "ఎందుకట.." మొహం చిట్లిస్తూ అడిగాడు.**

''ఏమో నాకేం తెలుసు? సెల్ ఎందుకు ఆఫ్ చేశారు? పెళ్ళికి వెళ్ళే మాత్రం సెల్ తీసుకువెళ్లొచ్చుగా అని కాస్త విసుగ్గా అన్నారు కూడా''

''ఆ... ఆ... వెళ్లిన నాలుగు రోజులూ కూడా మనశ్శాంతి లేకుండా తగులుకునే వాడు. పెళ్లికి వెళ్తూ పిల్లిని చంకనపెట్టుకొని వెళ్లాడు అంటే అదే'' కౌండిన్య చిరాగ్గా అన్నాడు.

కౌండిన్య చెల్లెలి కూతురి పెళ్లికి నాలుగు రోజులు తుని వెళ్లి వచ్చాడు. ఓ గంట ముందే వచ్చి స్నానం చేసి ప్రిషయు పిల్లలతో భోజనానికి కూర్చున్న కౌండిన్యకి రాఘవరావు ప్రసక్తి రావడం చిరాగ్గా ఉంది. నోరంతా చేదుగా అయిపోయింది. మంత్లీ పరీక్షల కారణంగా వైశాలి పిల్లలతో హైద్రాబాద్‌లోనే ఉండిపోయింది.

''మిమ్మల్ని రాగానే ఆయనకి ఫోన్ చెయ్యమన్నాను''

''ఛీ... ఛీ... దిక్కుమాలిన బతుకు వైశాలీ. నాకెంటో ఈ వర్క్ చెయ్యాలనిపించటం లేదు.''

''దిక్కుమాలిన బతుకు టైటిల్ బావుంది నాన్నా. నీ నెక్స్ట్ హనుమంతుడి తోకకి ఈ పేరే పెట్టెయ్యి'' ఇంటర్ చదువుతున్న శ్వేత అల్లరిగా అంటూ నవ్వుతుంటే శ్వేత తమ్ముడు రమేష్ కూడా అక్కతో జతకలిపి నవ్వసాగాడు. అంతం అన్నది కనిపించని సీరియల్స్‌కి వీళ్లు పెట్టుకున్న ముద్దు పేరు హనుమంతుడి తోక. మరో రోజయితే కౌండిన్య కూడా వాళ్లతోపాటు హాయిగా నవ్వేసేవాడే. కానీ ఈ రోజెందుకో కౌండిన్య డల్‌గా, నిరాసక్తంగా ఉండిపోయాడు. కౌండిన్య మూడ్ సరిగ్గా లేదని గ్రహించిన వైశాలి పిల్లల్ని కళ్లతోనే నవ్వు ఆపమని వారించింది.

''ఏమయిందండీ! పెళ్లిలో ఏమైనా గొడవలు జరిగాయా? మీ గురించి ఎవరైనా...''

''అదేం కాదు వైశాలీ. పెళ్లి ఏ గొడవలు లేకుండా చాలా చక్కగా జరిగింది. పెళ్లికి వచ్చిన వాళ్లు, నేనెవరో తెలిసిన వాళ్లు నా కథలు, సీరియల్స్ మెచ్చుకున్నారు కానీ...''

''కానీ...''

మరింకేమిటి సమస్య అన్నట్టు చూసింది వైశాలి.

''ఇదంతా వదిలేసి హాయిగా, ప్రశాంతంగా ఉండాలని ఉంది. ఎప్పుడైనా నా మనసుకి నచ్చితే... నా హృదయం స్పందిస్తే ఏమైనా రాస్తాను.. లేకపోతే లేదు. ఈ ఛండాలపు డైలాగులు... అతుకుల బొంత లాంటి అర్థం పర్థం లేని, సమయం సందర్భం కుదరని ఆ ప్రేలాపనలు నేనింక రాయలేను'' కౌండిన్య తలవంచుకుని అన్నం కెలుకుతూ అన్నాడు. వాతావరణం గంభీరంగా మారుతోందని గ్రహించిన శ్వేత, రమేష్ భోజనం ముగించుకొని చదువుకోవడానికి వాళ్ల గదికి వెళ్లిపోయారు.

కౌండిన్య అసలు పేరు నారాయణ. ఏజీస్ ఆఫీస్‌లో గుమస్తాగా పనిచేసేవాడు మొదట్లో. పాతికేళ్ల వయసు నుంచీ సరదాగా కథలు, కవితలు రాస్తూ రకరకాల వార, మాస పత్రికలకు పంపిస్తూ ఉండేవాడు. అవి అచ్చవుతూ వస్తోంటే నారాయణ తన గోత్రం 'కౌండిన్య' అన్న పేరుతో తరచూ రచనలు చేయడం మొదలు పెట్టాడు. బాగా పేరు వచ్చి ధారావాహికలు, నవలలు రాయడం ఎక్కువవ్వడంతో ఉద్యోగానికి రిజైన్ చేసి రచనా వ్యాసంగమే ఫుల్ టైం జాబ్‌గా సాహిత్యానికే అంకితమైపోయాడు. ఆంధ్రదేశంలో కౌండిన్య పేరు తెలియని వాళ్లు లేరు అన్నంత పాపులారిటీ వచ్చింది. అలాంటి సమయంలోనే అనేక ప్రైవేటు చానెళ్లు రావడంతో ఓ ప్రైవేట్ చానెల్‌లో కౌండిన్యకి ఓ సీరియల్‌కి కథ మాటలు రాసే అవకాశం వచ్చింది. కౌండిన్య స్థాయి ఓ మెట్టు పెరిగింది. అటు ఆర్థికంగా ఇటు సామాజికంగా కౌండిన్య మొదటి రెండు సీరియల్స్ 'వక్రరేఖలు', 'ముళ్ల కొమ్మలు-మరబొమ్మలు' రెండూ అందరి మెప్పు, ప్రశంసలూ పొందాయి. ఇటు కీర్తి, అటు కనకవర్షం.

అన్నం కెలుకుతూ అప్పుడో మెతుకు ఇప్పుడో మెతుకు నోట్లో పెడుతున్న కౌండిన్య వైపు ఆదుర్దాగా చూస్తోంది వైశాలి. ధనలక్ష్మి ఇప్పుడిప్పుడే రెండు చేతుల్తో ఆ ఇంట్లో కాసుల వర్షం కురిపిస్తోంది. ఇంతట్లోనే ఈ తుఫాన్ ఏమిటి? కౌండిన్య రాయనంటే ఈ హోదా...ఈ స్టేటస్ అన్నీ మాయమైపోతాయి.. పిల్లల భవిష్యత్...?

''రాఘవరావుగారికి ఫోన్''

''రేప్పొద్దున్న చూడొచ్చులే...'' కౌండిన్య చేయి కడిగేసుకుని బెడ్రూమ్‌లోకి వెళ్లి పడుకున్నాడు.

★ ★ ★

మర్నాడు ఉదయమే ఏడు గంటలకే రాఘవరావుగారి నుంచి ఫోన్ రావడంతో టిఫిన్ తిని తొమ్మిదింటికి స్టూడియోకెళ్లక తప్పలేదు కౌండిన్యకి.

''ఏమయ్యా కౌండిన్యా! నాలుగు రోజులు చెప్పాపెట్టకుండా మాయమై పోయావు. మనది డైలీ సీరియల్ కదా ఇంకో రెండు రోజులయితే కొంపలంటుకుపోయేవి. గబగబా నెక్స్ట్ వీక్ ఎపిసోడ్స్ స్క్రిప్ట్ సంగతి చూడు. చక్రపాణీ షూటింగ్ ఈ రోజునుంచే మొదలుపెట్టు...''

''రాఘవరావుగారూ...ఈ దిక్కుమాలిన సీరియల్‌ని ఓ వారంలో ముగించేద్దాం. రానురాను ఏం రాయాలో అర్థం కాకుండా ఉంది'' చక్రపాణి, కౌండిన్య అసిస్టెంట్ గంగాధర్ ముసిముసిగా నవ్వుకున్నారు. వీళ్ల సీరియల్ పేరు 'దిక్కుమాలిన కాపురం'. అందులో అందరూ దిక్కుమాలిన వాళ్లే. దిక్కుమాలిన మొగుడు, దిక్కుమాలిన పెళ్లాం, దిక్కుమాలిన పిల్లలు, దిక్కుమాలిన ఫ్రెండ్స్ సీరియల్లో ఏ పాత్ర ఏ డైలాగు చెప్పినా 'దిక్కుమాలిన' అన్న ఊత పదం ముందుంటుంది.

''ఏంటాయ్యా...రెండేళ్ల నుంచీ విజయవంతంగా నడుస్తోంది సీరియల్. ఇప్పటికీ ఆంధ్రదేశంలో పదకొండున్నర అయిందంటే చాలు. ఆడాళ్లందరూ వాళ్ల దిక్కుమాలిన మొగుళ్లనీ, దిక్కుమాలిన పిల్లల్నీ ఆఫీస్‌లకి, స్కూళ్లకి తోలేసి టీవీ ముందు సెటిలైపోతారు. మన సీరియల్లో వాళ్ల సంసారాలు చూసుకుంటున్నారు. ఇంకో రెండేళ్లు లాగాల్సిందే సీరియల్‌ని'' రాఘవరావు మాటలకి సర్రున లేచాడు కౌండిన్య.

''ఎలా లాగుతామండీ...ఇదేమైనా చేంతాడా? రబ్బరా? ఇప్పటికే కథలో ఉన్న అన్ని పాత్రలనీ లాగిలాగి వదిలిపెట్టాం. ఇంకేం లాగుతాం''

''కౌండిన్యా...నీలో సృజనాత్మక శక్తి సన్నగిల్లి




తున్నట్టుందయ్యా. మన స్టార్ప్లస్‌లు, సన్ మైనస్సులు చానెళ్ల వాళ్లని చూడు ఎలా సాగదీస్తారో. రైటర్‌వి నువ్వు, నీకు నేను చెప్పాలిటయ్యా. కథని ఎలాగైనా తిప్పొచ్చు. అది నీ చేతిలో పని. హీరోని చంపు...(ఉట్టుట్టిగానే). హీరోయిన్‌కి రెండో పెళ్లి. పెళ్లిరోజు మొదటి హీరో మళ్లీ ప్రత్యక్షం. హీరోయిన్ ఆడపడుచుకి మతిపోగొట్టు. ఆ పిల్లకో పెళ్లి చెయ్యి. హీరోయిన్ తమ్ముడికి ఏక్సిడెంట్. గతం గురించి మర్చిపోతాడు. సింపుల్! బతికున్న వాళ్లని చంపుతూ ఉండాలి. చచ్చిన వాళ్లని బతికిస్తూ ఉండాలి...''

కౌండిన్య రెండు చేతులతో తలపట్టుకున్నాడు రాఘవరావు లాజిక్‌కి. ఆయన కథలో తిప్పుతున్న మలుపులు చూస్తుంటే కడుపు తిప్పుతోంది కౌండిన్యకి. తన మతి భ్రమించి తనే తన గతం మర్చిపోడు కదా అనిపిస్తోంది.

''కౌండిన్యగారూ మీరు ఒప్పుకోలేదు కానీ.. మన సీరియల్‌కి 'మొగుడు ముండాకొడుకు' అన్న పేరు మరీ సరిగ్గా అతికించినట్టు సరిపోయేదని చాలామంది ఉత్తరాలు రాస్తున్నారు'' చక్రపాణి అన్నాడు. ఆడవాళ్లందరూ వాళ్ల మొగుళ్ల మీద నేరాలు చెప్పుకునేటప్పుడు వాళ్లని అలాగే రిఫర్ చేస్తుంటారు సీరియల్‌లో.

''నేను అప్పుడే మొత్తుకున్నా. తిట్లు పేర్లు హిట్లయ్యా అని. రాస్కెల్, ఇడియట్, రౌడీ సినిమాలన్నీ హిట్లేగా.. ఇంకా నయం కౌండిన్య మాట విని 'విజాతి ధృవాలు' అన్న పేరు పెట్టలేదు మన సీరియల్‌కి. ఏదో ఆ 'దిక్కుమాలిన' పదం చేర్చాం కాబట్టి ఈ దిక్కుమాలిన సీరియల్ హిట్టయింది. ఇదిగో కౌండిన్యా ఆడాళ్ల కోసం ఈ సీరియల్ పొద్దున్న వస్తుంది. ఇంక మగవాళ్ల కోసం రాత్రి పది గంటలకి ప్రత్యేకంగా ఓ సీరియల్ మొదలు పెడదామనుకుంటున్నాను. లైన్ క్లియర్. ఇంకో రెండు నెలల్లో రెడీ చేయాలి.

**ఎం.నాగలక్ష్మి**

నువ్వే కథా, మాటలు రాయాలి. టైటిల్ మాత్రం నేను నిర్ణయించేశా... పెళ్లాం పీనుగు''

రాఘవరావుమాటలకి చప్పట్లు చరిచారు చక్రపాణి, గంగాధరం టైటిల్ బ్రహ్మాండంగా ఉంది అంటూ. రాఘవరావు మూతిమీదున్న రెండు వెంట్రుకలూ మెలితిప్పబోయి విఫలుడయ్యాడు.

''చాలా బావుంది సార్. పొద్దున్న ఆడాళ్లంతా 'దిక్కుమాలిన కాపురం'తో వాళ్లని ఐడెంటిఫై చేసుకుంటారు. ఇంక రాత్రి మగవాళ్లు 'పెళ్లాం పీనుగు'తో వాళ్లని ఐడెంటిఫై చేసుకుంటారు.'' గంగాధర్ మెచ్చుకోలుగా అన్నాడు.

''మరో రైటర్ని చూసుకోండి రాఘవరావు గారూ. 'పాడిందే పాటరా... పాచిపళ్లదాసరా' అని అవే కథలు తిప్పి తిప్పి రాయలేక విసుగ్గా ఉంది. కావాలంటే నా పాత కథలో, నవలలో తెరకెక్కిద్దాం.''

''నీకేమయింది కౌండిన్యా... నీ పాత

కథలు-కాకరకాయలు . అందరికీ తెలిసే ఉంటాయి. కొత్త... కొత్తదనం ఉండాలయ్యా. జశ్‌పాల్‌భట్టీ అన్నట్టు ప్రపంచంలో ఏడే ఫార్ములాలు ఉన్నాయి కథలకి.

వాటిల్నే తిరగేసి, మరగేసి మాయచేసి కొత్తదన్నట్టు చూపించాలి. అంతేకానీ...''

''ఏమో నాకు రాయాలని లేదండీ'' కౌండిన్య తలవంచుకుని అన్నాడు.

జనాలు ఎలా విరగబడి చూస్తారో కానీ తన సీరియల్ తనకే రోతగా ఉంది.

ఆ తిట్లు.. ఆ జుట్లు పట్టుకోవడాలు.. ఆ ప్రేమలు... ఆ త్యాగాలు... ఆ అనురాగాలు... ఆ ఆప్యాయతలు.. అతి అంతా అతి.. నార్మల్‌గా ఒక్క సీన్ ఉండదు.

సగంమంది మధ్యతరగతి కుటుంబాలు మూడు గదుల్లో ఇరుక్కుని ఉంటున్నాయి.

కానీ ఇక్కడో తిండికి లేని వాళ్లకి కూడా భవంతులు.

నోట్లోకి నాలుగు వేళ్లు వెళ్లటం లేదని కన్నీరు కారుస్తూనే అరచేతి వెడల్పు జరీచీరలు, పట్టుచీరలు కట్టుకుంటూ ఉంటారు.

మొగుడికి వీధిలో ప్రియురాలు ఉందని తెలిసినా నోరెత్తకుండా తమలో తామే కుమిలిపోయే పతివ్రతామతల్లులు...

అంతా అసహజత్వమే...

''సార్...సార్ మీరలా అంటే మా గతేం కాను'' చక్రపాణి, గంగాధర్ కౌండిన్యని బతిమిలాడారు.

''బావుందయ్యా నువ్వనేది... సహజంగా ఉంటే ఎవరు చూస్తారు? ఇలా ఉంటేనే అందరూ ఎగబడి చూసేది.

మరీ అంత సహజంగా ఉంటే ఎవరూ టీవీ ముందు కూర్చోరు. ఏ పక్కింట్లోకో ఎదురింట్లోకో తొంగి చూస్తే సరిపోతుంది. సినిమాల్లో ఆ ఫారిన్ లొకేషన్, డ్రీమ్‌సాంగ్స్ ఎందుకు పెడతారు? నీ ఇష్టమయ్యా...

ఒక్కో ఎపిసోడ్‌కి ఇప్పుడిచ్చే దానికి డబుల్ రెమ్యునరేషన్ ఇస్తాను. మరి నీ ఇష్టం...

ఇంతవరకూ మనం ఓ టీమ్‌లా ఉన్నాం. నీ పేరుంటే హిట్టవుతుంది. నువ్వు కాదంటే..''

''సార్...సార్.. ఒప్పేసుకోండి'' అని చక్రపాణి, గంగాధర్ చెరో వైపు చేరి కౌండిన్యని సతాయిస్తున్నారు.

''సార్.. కాన్సెప్ట్ మీరు తయారుచేయండి. కథ నేనల్లుకుపోతాగా.. గంగాధర్ భరోసాగా అన్నాడు.

కౌండిన్యకి వైశాలి, పిల్లలు గుర్తుకు వచ్చారు. వైశాలి రవ్వల నెక్లెస్ కొనుక్కోవాలని ముచ్చటపడ్తోంది.

పిల్లలు 'ఇండికా' కొందామంటున్నారు. మారుతి కారు ఫామిలీ కారుగా వీళ్లకి కావాలిట. తనకేమో బంజారాహిల్స్‌లో ఏదైనా బంగ్లా కొనుక్కుని ప్రశాంతంగా గడపాలని ఉంది.

అపార్ట్‌మెంట్ తల నెప్పి తప్పించుకోవాలని ఉంది.

అన్నింటికీ కావాలి డబ్బు... ధనం...దుడ్డు...విటమిన్ ఎమ్... కళ్లు మూసుకుని, మనసు చంపుకుంటే చాలు.

అలా చెయ్యడానికి రెడీగా ఉన్నా తనకున్న అవకాశం అందరికీ ఏది?... ఇది భగవంతుడు తనకిచ్చిన అవకాశం.

మనసు చంపుకోవాలి.. కళ్లు మూసుకోవాలి... కళ్లు మూసుకోవాలి సో సింపుల్.

కౌండిన్య కళ్లు మూసుకుని 'పెళ్లాం పీనుగు' సీరియల్ కాంట్రాక్ట్ మీద సంతకం పెట్టేశాడు గంగాధర్, చక్రపాణి చప్పట్లు కొడుతుండగా. సాయంత్రం ఆరింటికి ఇంటికి వచ్చిన కౌండిన్య వైపు ఆదుర్దాగా, ఆరాగా చూసింది వైశాలి.

''నెక్స్ట్ వీక్ ఎపిసోడ్స్ కంప్లీట్ చేశాం. ఇంకో కొత్త సీరియల్ ఒప్పుకున్నాను.

కాన్సెప్ట్ తయారైపోయింది. మళ్లీ వచ్చేనెల నుంచీ షూటింగ్ మొదలవుతుంది. రేపు రెడీగా ఉంటే 'చమన్‌లాల్ షాప్'కి వెళ్దాం.

డైమండ్ నెక్లెస్ కొనాలనుకుంటున్నావు కదా...''

వైశాలి మొహం వెలిగిపోయింది ఆనందంతో.


''ఇంతకీ కొత్త సీరియల్ పేరేం పెట్టారు'' కౌండిన్య పక్కన కూర్చుంటూ ఉత్సాహంగా అడిగింది.

## బంధం నిలుస్తుందా?

**సినిమా ఇండస్ట్రీలోకొచ్చాక ఫలానా సినిమాలోనే నటిస్తానని అనుకోకూడదంటోంది కరీనా కపూర్.**

**బిగ్‌బి తనయుడు అభిషేక్‌తో కలిసి 'మై ప్రేమ్‌కీ దీవానీ హూ'లో నటించిన ఈగ్లామర్ తారకి అన్ని రకాల పాత్రలు చేయాలని ఉందంటోంది. ఇప్పటివరకూ సరైన బ్రేక్ లేకపోయినా ఘనమైన ఫ్యామిలీచరిత్రతో ముందుకి పోతున్న ఈ తార కెరీర్ విషయంలో ఇకనుంచి ఆచితూచి అడుగేస్తానంటోంది. 'టాలెంట్‌ని బట్టి సినిమాల్ని సెలెక్ట్ చేసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు' అంటోంది.**

**'మై ప్రేమ్‌కీ..' చిత్రంతో కలిసిన ఈబంధం ఎలా బలపడుతుందో చూడాల్సిందే అంటున్నారంతా.**



''పెళ్లాం పీనుగు'' కౌండిన్య తలవంచుకుని మొహమాటపడుతూ చెప్తుంటే వైశాలి జాలిగా చూసింది కౌండిన్య వైపు ఓ క్షణం.

టీవీకి అంకితమయ్యాక ప్రవాహంతో పాటు కదుల్తూ ర్యాట్ రేసులో నిలబడాలంటే కాంప్రమైజ్ అవ్వక తప్పదు.

టీవీని ఇడియట్ బాక్స్ అని ఎంతమంది చీదరించుకున్నా లక్షలాది తమలాంటి వాళ్లకి నటీనటులకి, టెక్నీషియన్లకి, మోడల్స్‌కి మాత్రం టీవీ కాసుల డబ్బా...

కల్పవృక్షం... టీవీని భక్తిగా చూస్తూ కళ్లు మూసుకుంది వైశాలి. ♣